క్లుప్తంగా

శేషపాన్పు అవతారంలో జగన్నాథుడు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: జగన్నాథస్వామి రథయాత్రలో భాగంగా గుజరాతిపేటలో స్వామివారిని శేషపాన్పు అవతారంలో గురువారం అలంకరించారు. సుభద్ర, బలభద్రులతో పాటుగా జగన్నాథస్వామిని భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. శుక్రవారం మారు రథయాత్ర జరుగుతుందని, స్వామివారిని గుశనగుళ్ల నుంచి తిరిగి ఆలయానికి తీసుకొస్తామని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ శ్యామలరావు పాల్గొన్నారు.

యువతకు కిట్ల వితరణ



క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: రామజోగిపేట యువత విజ్ఞప్తి మేరకు ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి రూ.13 వేల సొంత ఖర్చుతో క్రికెట్, వాలీబాల్ కిట్లను గురువారం అందజేశారు. యువత క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. స్థానిక నాయకులు సూర్యనారాయణ, రామారావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సాయం

రణస్థలం: జి.సిగడాం మండలం పాలఖండ్యాం గ్రామానికి చెందిన ఎస్సీ యువకుల విజ్ఞప్తి మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి సత్యనారాయణ, కొర్నాన వెంకట సీతారాం, మీసాల రఘు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై విత్తనాల పంపిణీ



పాలఖండ్యాంలో విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని పాలఖండ్యాం రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం రైతులకు రాయితీపై విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ధారబోయిన ధర్మరాజ్, రాయపురెడ్డి సూర్యనారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ పొగిరి నారాయణరావు పాల్గొన్నారు.

తాగి వాహనం నడిపితే చర్యలు



డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

గార: మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు హెచ్చరించారు. గార మండలం నిజామాబాద్ వద్ద గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. నలుగురు మద్యం తాగి ఉన్నట్టు గుర్తించి కేసు నమోదు చేశారు. వాహనాలు వేగంగా నడిపినా, మద్యం తాగి ఉన్నా, లైసెన్సు లేకుండా ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు



టీటీడీ కల్యాణ మండపంలో సామూహిక వ్రతాలు

శ్రీకాకుళం కల్చరల్: ఆషాఢ శుద్ధ ఏకాదశి, తొలి ఏకాదశి సందర్భంగా నగరంలో పలు చోట్ల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు గురువారం నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపంలో 111 మంది దంపతులు గురుస్వామి రంగాభట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వ్రతాలు చేశారు. కార్యక్రమంలో కొండా రాంబాబు, మల్లారీ దేవి దంపతులు పాల్గొన్నారు. బొందిలీపురం సాయిదర్బార్‌లో గురుపూజోత్సవంలో భాగంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి.

పార్టీ బలోపేతం లక్ష్యం

ఎచ్చెర్ల క్యాంపస్: బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతం లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి పిలుపునిచ్చారు. చిలకపాలెంలో గురువారం ఎచ్చెర్ల నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ప్రకాశరావు, జిల్లా ఇన్‌చార్జి గరికివాడు పాల్గొన్నారు.

త్యాగాలకు ప్రతీక బక్రీద్



రణస్థలం: జామియా మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



జామియా మసీదు వద్ద ప్రార్థనలో ముస్లింలు



ప్రార్థన చేస్తున్న ముస్లిం మతపెద్ద

త్యాగాలకు ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని రణస్థలం జామియా మసీద్ ముస్లిం మత పెద్ద షేక్ సలీమ్ బాయ్ అన్నారు. రణస్థలంలోని జామియా మసీద్‌లో గురువారం బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా నిరతి, క్షమా గుణం అలవర్చుకోవడమే బక్రీద్ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

– రణస్థలం/సాక్షి ఫొటోగ్రాఫర్ శ్రీకాకుళం



చిన్నారి ప్రార్థన





ప్రార్థనలు చేస్తున్న వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు

నాణ్యమైన బోధన..
ఉత్తమ ఫలితాల సాధన

- రాష్ట్ర స్థాయిలో ప్రగతి సాధిస్తున్న జి.సిగడాం మోడల్ స్కూల్
- అన్నింటా రాణిస్తున్న విద్యార్థులు

జి.సిగడాం:

మండల కేంద్రం జి.సిగడాంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ పేరుకు తగ్గట్టుగా అన్నింటా ఆదర్శంగా నిలుస్తోంది. నాణ్యమైన బోధన, అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉంటోంది. ఆహ్లాదకర వాతావరణం, పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు, క్రమశిక్షణతో కూడిన విద్య, కార్పొరేట్‌కు దీటుగా బోధనతో ఆకట్టుకుంటోంది. ఇక్కడి సీటు కోసం పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన తల్లిదండ్రులు పోటీపడుతుంటారు. ఎలాగైనా తమ పిల్లలను ఇందులోనే చదివించాలని ఆరాటపడుతుంటారు.

ఫలితాలు భేష్..

ఇక్కడ 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఏడు వందల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 164 మోడల్ పాఠశాలల్లో 75 –99 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు ఐదే. అందులో జి.సిగడాం మోడల్ స్కూల్ ఒకటి కావడం విశేషం. 98 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 97 మంది ఉత్తీర్ణత సాధించి 99 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇందులో 92 మంది ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. చక్కని ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులు ఇటీవల జగనన్న ఆణిముత్యాలు అవార్డులను దక్కించుకున్నారు.



పీఎం యశస్వీ ఉపకార వేతన పరీక్షకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు



డ్రిల్ చేస్తున్న విద్యార్థులు

ఉపకార వేతన పరీక్షల్లో నంబర్‌వన్...

ఇక్కడ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ప్రధానమంత్రి యంగ్ అచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డు స్కీమ్ ఫర్ వైబ్రెంట్ ఇండియా(పీఎం–యశస్వీ) ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీ, ఈబీసీ, సంచార జాతుల పిల్లలకు ఉన్నత విద్యను అందించేందుకు కేంద్ర సామాజిక న్యాయశాఖ కొత్తగా ఈ పరీక్ష నిర్వహించింది. ఏటా రూ.లక్షా 25 వేలు చొప్పున ప్రతి సంవత్సరం మంజూరు చేస్తుంది. 9వ తరగతిలో 13 మంది విద్యార్థులు కూడా ఎంపికయ్యారు. వీరికి ఏటా రూ.75 వేలు చొప్పన స్కాలర్‌షిప్ అందుతుంది. ఇవే కాకుండా బాలికలకు వృత్తివిద్యాకోర్సులో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఈ ఏడాది మంది విద్యార్థులు ఎంపికయ్యారు.

క్రమశిక్షణతో కూడిన విద్య..



విద్యాలయంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నాం. ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి పాఠాలు బోధిస్తున్నారు. మంచి ఫలితాల సాధనే లక్ష్యం.

– చిరాపు రవికుమార్, గణిత అధ్యాపకుడు, ఏపీ మోడల్ స్కూల్, జి.సిగడాం

582 మార్కులు సాధించా..



మాది పేద కుటుంబం. ఈ పాఠశాలలో చేరి పదో తరగతిలో 582 మార్కులను సాధించాను. ఒత్తిడి లేని విద్య నేర్పుతున్నారు. ఇక్కడ మౌలిక సదుపాయాలు బాగున్నాయి.

– పొగిరి ఇందుమతి, టెన్త్ టాపర్, ఏపీ మోడల్ స్కూల్, జి.సిగడాం

అందరి సహకారంతో..



ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారు. పీఎం యశస్వీ స్కాలర్‌షిప్‌కు ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఏటా ఎన్ఎంఎంఎస్ పరీక్షకు పది మంది వరకు విద్యార్థులు ఎంపికవుతున్నారు.

– డాక్టర్ అన్నా శామ్యూల్ లంక, ప్రిన్సిపాల్, ఏపీ మోడల్ స్కూల్, జి.సిగడాం

విజయసాయిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కిరణ్



ఎంపీ విజయసాయిరెడ్డితో ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: రాజ్యసభ సభ్యుడు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకులు వి.విజయసాయిరెడ్డిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

చురుగ్గా జగనన్న సురక్ష సర్వే



కొత్తకోటలో సర్వే చేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లు

లావేరు: మండల వ్యాప్తంగా గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంపై సర్వే జరిగింది. ప్రభుత్వం జూలై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించనుండటంతో ముందస్తుగా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటా వెళ్లి ధ్రువపత్రాల అవసరంపై ఆరా తీశారు. వివరాలను యాప్‌లో నమోదు చేశారు.

తూర్పుకాపుల ఐక్యతను చాటిచెబుదాం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: తూర్పుకాపుల సామాజిక భవనం నిర్మించుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శ్రీకాకుళం తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం లావేరు మండలం బెజ్జిపురంలో ఎచ్చెర్ల నియోజకవర్గ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సామాజిక భవనానికి నోచుకోక తూర్పుకాపు జాతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు సామాజిక భవనం నిర్మాణానికి సహకరించి కులఐక్యతను చాటుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో స్థలసేకరణ చేసి సామాజిక భవనం నిర్మాణానికి చొరవ చూపడం అభినందనీయమన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు డోల జగన్, ఏఎంసీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు, లావేరు మాజీ ఎంపీపీ దన్నాన రాజినాయుడు, ఉద్యోగ సంఘాల నాయకులు కిలారి నారాయణరావు, డాక్టర్ ఎం.రామజోగినాయుడు, తవిటినాయుడు, శ్రీరాములనాయుడు, మాజీ జెడ్పీటీసీలు ఎ.రామకృష్ణనాయుడు, పి.మధుబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, తూర్పు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పేదరిక నిర్మూలనే లక్ష్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పేదరిక రహిత కుటుంబాలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. డి.మత్స్యలేశం గ్రామంలో గురువారం పల్లె పల్లెకు ఎంపీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హత గల ప్రతి కుటుంబానికి నవరత్నాలు, ప్రభుత్వ పథకాలు చేరవేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ వర్గానికి మాత్రమే పథకాలు మంజూరు చేసేదని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత ప్రతిపక్షానికి లేదన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడ్డాక డి.మత్స్యలేశం గ్రామంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.5.85 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మురళీధర్‌బాబా, మూగి శ్రీరాములు, సర్పంచ్ మూగి ఈక్షిత, ఎంపీటీసీ చోడిపల్లి వలసమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి

ఘనంగా గణాంక దినోత్సవం

శ్రీకాకుళం న్యూకాలనీ/శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ గణాంక దినోత్సవం నిర్వహించారు. గణాంక శాస్త్రవేత్త ప్రశాంత్‌చంద్ర మహలనోబిస్ చిత్రపటానికి విద్యాసంస్థల డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. పంచవర్ష ప్రణాళికల్లో రెండో ప్రణాళిక రూపకల్పనతో మహలనోబిస్ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. స్టాటస్టిక్స్‌కు ఎంతో సేవ చేశారని కళాశాల స్టాటస్టిక్స్ విభాగాధిపతి యోగీశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ పీవో మజ్జి శ్రీనివాసరావు, లైబ్రేరియన కమల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



మహలనోబిస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

జేసీఎస్ మండల ఇన్‌చార్జిల నియామకం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జిలను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం గురువారం ఉత్తర్వులు వెలువరించింది. శ్రీకాకుళం రూరల్ మండల ఇన్‌చార్జిగా గుండ ఆదిత్యనాయుడు, శ్రీకాకుళం సీ–1 కార్పొరేషన్‌లో వార్డు 1 నుంచి 50 వరకు తెలుగు రమేష్, శ్రీకాకుళం సీ–2లో బరాటం సంతోష్‌లను నియమించారు.

గార: మండల జేసీఎస్ ఇన్‌చార్జిగా యువ నాయకుడు కొయ్యాన నాగభూషణం నియమితులయ్యారు. ఈయన నియామకంపై పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు జేసీఎస్ ఇన్‌చార్జిలను నియమించారు. ఎచ్చెర్లకు మూగి శ్రీరాములు, జి.సిగడాంకు డోల వెంకటరమణ, లావేరుకు మీసాల శ్రీనివాసరావు, రణస్థలంకు చిల్లా వెంకటరెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రథమ చికిత్సపై అవగాహన

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద సి.వి.నాగజ్యోతి ఆనంద నిలయంలో గురువారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో యువతకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ యువత సమాజ సేవ పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైపరీత్యాలు జరిగినప్పుడు స్పందించి సాయపడాలన్నారు. కాలిన గాయాలు, జంతువుల కాట్లు, ఫిట్స్, గుండెపోటు తదితర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ జీఆర్ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో కె.సత్యనారాయణ, బి.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ధ్రువపత్రాలతో యువకులు

జగనన్న హయాంలోనే గ్రామాల అభివృద్ధి

జి.సిగడాం: జగనన్న ప్రభుత్వం హయంలోనే ప్రతి పల్లె అభివృద్ధి పథంలో నడుస్తోందని వైఎస్సార్ సీపీ మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి అన్నారు. గురువారం ఎస్‌పీఆర్‌పురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంపై నిర్వహిస్తున్న సర్వేపై ఆరా తీశారు. కార్యక్రమంలో నడిమివలస సర్పంచ్ బాలి రమేష్‌నాయుడు, వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు కంది సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శి కూనిబిల్లి కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆకలి తీర్చడం అభినందనీయం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: మానసిక చిన్నారుల ఆకలి తీర్చడం గొప్ప వరమని శ్రీకాకుళం ఎస్ఐ మొజ్జాడ ప్రవల్లిక అన్నారు. నగరంలోని బెహర మనో వికాస కేంద్రంలో చిన్నారులకు సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఎస్ఐ ప్రవల్లిక, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ రీజనల్ చైర్మన్ నటుకుల మోహన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులకు అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో మనో వికాసకేంద్ర నిర్వాహకులు, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు శిల్లా రమేష్, సభ్యులు పొడుగు చరణ్, రాజు యాదవ్, జేసీఐ గ్రీన్ సిటీ మణిశర్మ, జిల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ జాడ సాయి, కె.శివ, సామాజిక కార్యకర్తలు శిల్లా మణికంఠ, నంది ఉమాశంకర్, మదర్స్ హెల్పింగ్ సొసైటీ డాక్టర్ పైడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Public are hereby informed that my client Piramal Capital & Housing Finance Ltd. (PCHFL) representing by its Manager, Srikakulam, states that one **Sadhu Adinarayana**, S/o late **Papayya** approached to my client company for HL - Self Construction Loan through mortgage the property vide Registered Sale Deed No. 813/2016, dt. 16-02-2016 in this the vendors 1. Smt. Chintala Varalaxmi, W/o late Mallesh, 2. Smt. Korikana Vijayalaxmi, W/o late Simhachalam have acquired an absolute right, title and possession over the schedule mentioned property by virtue of Ancestors. The Company asked for base of the document, then the applicant, Sadhu Adinarayana brought Possession certificate issued by Village Revenue Officer, Voppangi, Srikakulam Mandal, Srikakulam District, but it is not sufficient to sanction loan to the Applicant. So, the Piramal Capital & Housing Finance Ltd requires no claims regarding this schedule property, if anybody have objections regarding this schedule property covered by Registered Sale Deed No. 813/2016, dt. 16-02-2016 within 15 days time to come forward for any Claims, Objections etc.,

SCHEDULE

Residential Vacant site is Situated at Sy.No. 73/2, Srikakulam District, Srikakulam Sub Division, Srikakulam Mandalam, Voppangi Panchayathi, Voppangi Village, Manthri Veedhi of Vacant site Measuring East West 26 feet 6 inches or 8.077 mtrs, North South 40 feet 6 inches or 12.344 mtrs to an extent of 1 19.25 Sq yards or 99.69 Sq.mtrs. **Boundaries of the Property: East:** Shed of Sadhu Adinarayana, **South:** Cement Road, **West:** ACC House of Chintala Ramalingam, **North:** 4 feet width of Combined Road.

GORLE SOWJANYA LAXMI, Advocate
Plot No.41, 2nd Line,
Padmavathi Srinivasa Nagar Colony,
80 feet Road, Arasavilli Junction,
Srikakulam.
Cell : 9160764533, 9491163663

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com